లయన్స్ క్లబ్ అధ్యక్షునికి అభినందన

విశాలాంధ్ర - గాజువాక: కూర్మన్నపాలెం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన ఏ.మురళీధర్ రెడ్డిని ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందజేసి అభినందించింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘంకు శ్రేయోభిలాషిగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయడం హర్షణీయం అన్నారు. మురళీ ధర్ రెడ్డిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షులు ఎస్.కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, కోశాధికారి ఎన్.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పార్కు స్థలాన్ని
ప్రైవేటుకు ఇవ్వొద్దు

- ఖాళీ స్థలాలను ఉద్యానవనాలు, ప్రజోపయోగ పనులకే వినియోగించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కేసుతో ప్రభుత్వ నిర్ణయం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీవీఎంసీ పార్కు స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం కుదరదని, ఖాళీ స్థలాలను ఉద్యానవనాలు, ప్రజోపయోగ పనులకే వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. జీవీఎంసీ 6వ వార్డు ఎమ్.ఎస్.ఆర్ లేఔట్‌లో బట్టర్ ఫ్లై పార్క్ స్థల మార్పిడిపై అనీల్ కుమార్ సింఘాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ భూములను ప్రవేట్ వ్యక్తులకు బదిలీ చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు.

మూర్తి యాదవ్ వాదనలను ఏకీభవించిన రాష్ట్ర ప్రభుత్వం

మధురవాడలో బటర్ ఫ్లై పార్క్ స్థలం ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేస్తూ గత ఏడాది అక్టోబర్ నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న జీవీఎంసీ కౌన్సిల్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేశారు. గత ఏడాది డిసెంబర్ 20న డబ్ల్యు.పి. (పిల్) 210/2023 కేసును విచారణ జరిపిన ఏపీ హైకోర్టు ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. పార్కు స్థలాలు ఇతర అవసరాలకు వినియోగించకుండా గతంలో సుప్రీం కోర్టు, హైకోర్టు పలు తీర్పులు ఇచ్చినట్లు కోర్టుకు తెలిపిన మూర్తి యాదవ్ వాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీభవించింది. కౌన్సిల్‌లో ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వాలని నిర్ణయించి, జీ.ఓ కోసం ప్రభుత్వానికి పంపడం జరిగింది. గతంలో ఇచ్చిన కోర్టు తీర్పులు, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్‌లు లేఅవుట్ యొక్క రిజర్వు చేయబడిన బహిరంగ స్థలాన్ని ఉద్యానవనం, ఆట మైదానం, కమ్యూనిటీ నిర్మాణం, పట్టణ అడవుల పెంపకం వంటి ఉద్దేశించిన అసలు ఉపయోగం కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించమని, ప్రత్యామ్నాయ స్థలాలుగా బదిలీకి ప్రతిపాదించవద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బటర్ ఫ్లై స్థల మార్పిడి దరఖాస్తులు తిరస్కరణ

గత ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని మధురవాడలో Sy.No.192/12Pలో వున్నా 484.39 Sq.yds మేరకు తమ స్థలం మార్పిడి చేసుకోవడానికి అనుమతించమని దరఖాస్తుదారులు పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావు అభ్యర్థనను జివిఎంసి బటర్‌ఫ్లై పార్క్ ఎల్‌పి.నెం.5/1987లో మధురవాడలో Sy.No.193/1పిలో 484.39 Sq.yds స్థల మార్పిడి కౌన్సిల్ నిర్ణయాన్ని తిరస్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులతో భూ మార్పిడికి ప్రయత్నం చేసిన వైసీపీ నేతలకు చుక్కెదురైంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల నగర ప్రజలు, మధురవాడ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కౌన్సిల్ నిర్ణయాన్ని వ్యతిరేకించడం ఇదే ప్రథమం

కౌన్సిల్ నిర్ణయాన్ని ప్రభుత్వం వ్యతిరేకించడం ఇదే మొట్టమొదటి సారిగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం నగర ప్రజలకు ఉపకరిస్తుంది. మహానగరంలో ఇటువంటి ఉద్యానవనాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరం. రోజంతా తమ తమ వృత్తి వ్యాపారాల్లో బిజీ బిజీగా గడుపుతున్న నగర వాసుల నివాస ప్రాంతాల్లో ఇటువంటి పార్కుల్లో సేద తీరడానికి ఆకాశం ఉంటుంది. నగర్ వ్యాప్తంగా ఈ ఉత్తర్వులను జివిఎంసి అధికారులు పటిష్టంగా అమలు చేయాలి. ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని తాను పోరాటం చేస్తున్నాను. అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం స్పందించడం హర్షనీయం.

- పీతల మూర్తి యాదవ్,
జీవీఎంసీ కార్పొరేటర్, జనసేన నేత.

నెల్లిముక్కులో భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - పెదగంట్యాడ: నెల్లిముక్కు శెట్టిబలిజ వీధి శ్రీ పెంటమాంబ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సిద్ధి వినాయక పూజా మహోత్సవాలు సందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా 75వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి, తనయుడు టీడీపీ యువ నాయకులు పులి సురేష్ రెడ్డి (బాబీ) పాల్గొని అన్నసమారాధన కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శెట్టిబలిజ యూత్ సభ్యులు దొమ్మేటి అప్పారావు, దొమ్మేటి రామునాయుడు, సప్పిడి నాగరాజు, పెరుమల్లు, కేత సెంకరావు, వంగల నూకరాజు, అండిబోయిన రమణ, దొమ్మేటి పెంటరావు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును పూర్తి సామర్థ్యంతో నడిపించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షులు జె.అయోధ్య రామ్ డిమాండ్ చేశారు. స్టీల్ సీఐటీయూ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం ముస్తఫా జంక్షన్ వద్ద అగనంపూడిలో స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం 4890 కోట్ల రూపాయలను ఇస్తే స్టీల్‌ప్లాంట్ తిరిగి 55 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి చెల్లించిందని ఆయన వివరించారు. ప్రైవేట్ వారికి లక్షల కోట్ల రూపాయలలో రుణమాఫీ చేస్తున్నారని ప్రభుత్వ స్టీల్ ప్లాంట్‌లో అప్పు తెచ్చుకోవడానికి కూడా కనీసం బ్యాంకు గ్యారంటీ ఇవ్వట్లేదని తీవ్రంగా విమర్శించారు. కనుక ప్లాంట్‌ను కాపాడుకోవడం కోసం స్టీల్ కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సీఐటీయూ నాయకులు కె.జగ్గారావు, సంతోష్ కుమార్ రాజు, మార్పు దానయ్య, కె.శ్రీనివాసరావు, డిఎస్‌విఎస్ శ్రీనివాస్, సోమినాయుడు, గంగాధర్, పి.రమణ, నీలకంతం, శశి రెడ్డి, మరిడయ్య, చిత్త అబ్బాయి, ఎర్రయ్య పాల్గొన్నారు.

నూతన ఈఓగా బాధ్యతలు చేపట్టిన త్రినాథరావు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా వేంద్ర త్రినాథరావు బాధ్యతలు

చేపట్టారు. తొలుత అయన స్వామివారి కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చేయించారు. పిదప వేద పండితుల ఆశీర్వచనం పలికారు. నిన్నటి వరకు జిల్లా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఇన్‌చార్జి ఈఓ సుజాత అధికారకంగా ఈఓ త్రినాథరావుకు బాధ్యతలు అప్పగించారు. ఈఓగా బాధ్యతలు చేపట్టిన త్రినాథరావు విశాఖ డెయిరీ నుండి నెయ్యి కొనుగోలు చేసేందుకు తొలి సంతకం చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సెంట్రల్ స్టోర్స్ తనిఖీలు చేసిన అనంతరం కరీంనగర్‌కు చెందిన రైతు డెయిరీ నెయ్యి డబ్బాలు సీజ్ చేసిన సంగతి పాఠకులకు విధితమే. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పిదప బాధ్యతలు చేపట్టిన ఈఓ అనువంశిక ధర్మకర్త అశోక్‌గజపతిరాజును మర్యాద పూర్వకంగా కలిశారు.

జిప్సా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పాతగాజువాక చైతన్య నగర్ శ్రీ సూర్యతేజ్ స్కూల్ నందు జిప్సా సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గిరీష్ విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండంట్ బి.శ్రీనివాస్‌రావు ప్రెసిడెంట్ అభ్యర్థిగా, ప్రగతి స్కూల్ కరస్పాండంట్ యస్.షణ్ముఖరావు ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా, కోశాధికారి అభ్యర్థిగా బాలవికాస్ స్కూల్ ఎం.బాబురావులు నామినేషన్స్ వేయగా ఇతరులెవరూ ఆయా పదవులకు పోటీలో నిలవక పోవడం వల్ల వీరికే ఆయా పదవులు ప్రకటిస్తూ ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన పి.ప్రభాకర్, డి.రాఘవరాజు, ఎం.జగ్గారావులు వారికి నియామక పత్రాలు అందించారు. గౌరవ అధ్యక్షులుగా పాలవలస భాస్కరరావు, ఆర్.శోభన్ బాబు లను, సలహాదారులుగా పి.మురళీ సుందర్, యమ్.జగ్గారావు, బి.శ్రీధర్, జి.జగన్‌లను, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఏ.రాము, జి.కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పి.వాసుదేవరావు, బ్యాలా గిరి, సత్యన్నారా యణ, రమేష్ నాయుడు, రవికుమార్, క్రిష్ణం నాయుడు, మౌళి, నాయుడు, శ్రీనివాస్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపల్లి పంచాయతీలో స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో గొట్టిపల్లి పంచాయతీ పరిధి వెంకటాపురం గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ద్వారా స్వచ్ఛభారత్ మిషన్‌కి ప్రచారం చేస్తామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత, పరిసరాలు శుభ్రపరచుట క్లీన్ అండ్ గ్రీన్‌గా తయారుచేయడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ చిట్టిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు అందుకునేలా ప్రజాపాలన: ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - సాగర్‌నగర్: ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలోకి పెట్టే అనుభవమున్న నాయకత్వం కావాలని కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో ఆదివారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ, రూ.4 వేలకు పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వేల మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ప్రారంభం వంటి ప్రజోపయోగ పథకాల దస్త్రాలపై అధికారం చేపట్టిన రోజే సంతకం పెట్టామని వివరించారు. భీమిలి నియోజకవర్గంలో 4 అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకి 2 వేల మంది ఆకలి తీరుస్తున్నామన్నారు. దీపావళి నుంచి మహిళలకు 3 ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నామని చెప్పారు. వాలంటీర్ల జోక్యం లేకుండా 60 లక్షల పెన్షన్లు ఒక్క రోజులో అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. పవిత్రమైన ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేశారని జగన్మోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. సింహాచలంలో కూడా 945 కేజీల కల్తీ నెయ్యి సీజ్ చేశామని, ఇకనుంచి నాణ్యమైన సరకులు వాడేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. అనంతరం ఎండాడ చెరువు సందర్శించి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, చెట్టుపల్లి గోపీ, ఎన్.అప్పారావు, ఎస్.శ్రీనివాస్, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దళిత డాక్టరుపై దాడి చేసిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

- విదసం ఐక్య వేదిక నేత బూసి వెంకటరావు

విశాలాంధ్ర - గాజువాక: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజును సస్పెండ్ చేయాలని, దళిత డాక్టర్‌పై దాడి చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని తక్షణమే అరెస్టు చేసి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని విదసం ఐక్య వేదిక ఏపీ స్టేట్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఆదివారం గాజువాక ఎస్‌బీటీ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. విదసం ఐక్య వేదిక ఏపీ స్టేట్ కౌన్సిల్ కన్వీనర్ డా బూసి వెంకటరావు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితులపై దాడులు, దౌర్జన్యాలకు ప్రతీకారంగా రాష్ట్రంలో దళితులందరూ ఏకమై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి కూటమి ప్రభుత్వానికి విజయాన్ని అందించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం లాగే ఈ కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రోజే చెడు సంప్రదాయానికి శ్రీకారం చుట్టి దాడులు చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఏలూరుపాడు అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగించి రాజ్యాంగ నిర్మాతను అవమానించినందుకు టీడీపీ అధిష్టానం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ రంగరాయ్ మేడికల్ కాలేజీలో లేని వివాదాన్ని సృష్టించి దళిత డాక్టరు ఉమామహేశ్వరరావును మొహం మీద పిడి గుద్దులు గుద్దిన ఎమ్మెల్యే పంతం నానాజీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యాలని, అతన్ని జనసేన నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 100రోజుల పాలనలోనే దళితులపై దాడులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు తక్షణమే స్పందించి దోసుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బల్ల కుమార్, గుడివాడ ప్రసాద్, గుదాల ఈశ్వరరావు, యుఎస్ రాజ, మండే సత్య నారాయణ, పెయ్యల సిద్దార్థ్, గోసంగి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వెలగక ఇక్కట్లు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని సింధియా నుండి గాజువాక వెళ్లే రహదారి వెంబడి ప్రధాని రహదారిపై విద్యుత్ దీపాలు వెలగ పోవడంతో అటు వాహన చోదకులతోపాటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వాహనదారులు సమీపంలోని పరిశ్రమల నుండి అధికారులు గుంపులు గుంపులుగా రోడ్లపైన నడవడం వల్ల వాహనాలకు అడ్డంగా ప్రయాణాలు సాగించడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో హెచ్‌పీసీఎల్ విస్తరణ పేరుతో మధ్య లోని డివైడర్ తొలగించి విద్యుత్ దీపాలను తొలగించారు. అయితే మరల పున: ప్రారంభించినప్పటికీ విద్యుత్ దీపాలకు కనెక్షన్లు ఇవ్వకపోవడంతో అంధకారంలోనే ప్రయాణాలు సాగించే పరిస్థితి నెలకొందని వాహన దారు లతోపాటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యపై స్థానిక నాయకులతో పాటు అధికారులు దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

భీమిలిలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - భీమిలి: జీవీఎంసీ జోన్-1 స్మిత్ స్ట్రీట్ సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 రోజులలో ప్రభుత్వం చేసిన మంచి పనులు కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో జోన్ స్పెషల్ ఆఫీసర్, జోనల్ కమిషనర్, కార్పొరేటర్, జోనల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంబాలకొండ ట్రెక్కింగ్ పార్క్‌లో వీపీఏ 'స్వచ్ఛతా హీ సేవా'

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జాతీయ స్థాయి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి అనుగుణంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆదివారం కంబాలకొండ ట్రెక్కింగ్ మార్గంలో శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పోర్ట్ సిబ్బంది, క్రీడా విభాగం, వివిధ క్రీడా పాఠశాలల విద్యార్థులు, జిల్లా అటవీశాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

ట్రెక్కింగ్‌తో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం, ట్రెక్కింగ్ మార్గం, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమంతో ముగిసింది. క్రీడా పాఠశాలల విద్యార్థులు, పోర్టు మరియు అటవీ శాఖల సిబ్బంది కలసి చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆహుతులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి కృషికి గుర్తింపుగా, విశాఖపట్నం పోర్టు అథారిటీ విభాగాధిపతులు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడంలో పబ్లిక్ ప్రదేశా లను శుభ్రంగా ఉంచాల్సిన అవసరంపై అవగాహన కల్పించడంలో పోర్ట్ యొక్క నిబద్ధతను తెలియజేసేలా ఉంది. ఈ కార్యక్రమంలో పోర్ట్ కార్యదర్శి టి.వేణు గోపాల్, సిఎంఈ శ్రీ హరికృష్ణ ఇతర విభాగాధిపతులు పాల్గొని, పాల్గొన్న వారిని ప్రోత్సహించారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాలను సాధించడంలో వివిధ విభాగాలు సమాజాల మధ్య సహకారం యొక్క ప్రాముఖ్యతకు ఈ కార్యక్రమం అద్దం పట్టింది.

నూతన ఉచిత ఇసుక విధానంతో ఇబ్బందులు

ఓనర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు వెంకటరమణ

విశాలాంధ్ర - ఆనందపురం: కూటమి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఉచితంగా ఇసుక విధానం చాలా ఇబ్బందిగా ఉందని లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం స్థానిక గంభీరం హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమ వంతుగా కృషి చేసిన లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. ఆన్లైన్ విధానం ద్వారా ఇప్పటివరకు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ విధానం చాలా దారుణ మని చదువు లేని వారికి ఇసుక కావాలంటే వారు ఎలా బుకింగ్ చేసు కుంటారో అగమ్య గోచరంగా తయారైందని తెలిపారు. చాలామంది లారీ ఓనర్స్ లేబర్ ఇసుక లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. బయట వ్యక్తులు బ్లాక్లో ఇసుక బహిరంగ మార్కెట్లో క్రయవిక్రయాలు యథేచ్ఛగా జరుపుతున్నారని శ్రీకాకుళంలో అయితే బ్లాక్ మార్కెట్లో ఇసుకను అక్రమంగా వేరే వాళ్ళ పేర్లతో బుక్ చేసి అమ్ముకుం టున్నారని అదే ఇసుక వైజాగ్ వచ్చేసరికి వేలల్లో డబ్బులు కట్టాల్సి వస్తుండడంతో లారీ ఓనర్స్ మనోవేదనకు గురవుతున్నారని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పనితీరే ఈ ప్రభుత్వం కూడా చేయడం చాలా బాధాకరమని ఈ సమస్యను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలిసేలా నేరుగా కలుస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన ఇసుక విధానంలో మార్పులు చేసి ఉచితంగా ఇసుకను ప్రజలకు అందించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మద్దెల వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్లు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు భాస్కరరావు, ట్రెజరర్ నమ్మి అప్పల మాధవరావు, కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గండి బాబ్జి వేధింపుల నుండి కాపాడండి

చింతగట్ల టీడీపీ నాయకుల ఆవేదన

విశాలాంధ్ర -పెందుర్తి: విశాఖ జిల్లా అర్బన్ టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాబ్జి వేధిస్తున్నారంటూ చింతగట్ల టీడీపీ నాయకులు ఆందోళన బాట చేపట్టారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నియోజకవర్గాన్ని వీడినప్పటి నుండి వేధింపులు పర్వం మరీ ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఆరు నెలల కాలంలో తప్పుడు కేసులు బనాయించి ఎటువంటి విచారణ చేపట్టనీయకుండా దమ్ము రమేష్ అనే టీడీపీ నాయకుడిపై కేసులే నిదర్శనంగా కనిపిస్తున్నాయన్నారు. రమేష్ బండారు ప్రధాన అనుచరుడు కావడంతో ఈయనపై రౌడీషీట్ కూడా తెరిపిస్తానంటూ సాక్షాత్తు జిల్లా అర్బన్ అధ్యక్షుడు గండి బాబ్జి బెదిరించడమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నుండి నేటి వరకు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలపై కేసులు బనాయించడం పట్ల గ్రామంలో టీడీపీ నాయకులు దిక్కు తోచని స్థితిలో కాలం వెలదీస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో వీళ్లపై దాడులు జరిగిన పార్టీ వీడకుండా సొంత పార్టీ కోసం ఎన్నికల్లో గెలుపు కోసం సాయశక్తులు కూడగట్టుకుని పోరాడారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ వారిపై దాడులు ఆగడం లేదని తెలిపారు. బాబ్జి తమపై దాడులు జరుగుతున్నప్పటికీ వైఎస్ఆర్ పార్టీకి చెందిన సర్పంచ్ భర్త అయినటువంటి గనిశెట్టి కనకరాజు కు వత్తాసు పలుకుతూ దాడులు వెనుక కుట్ర పూరితమైన రాజకీయం చేస్తున్నారు. పార్టీ గెలిచాక కూడా వేధింపులు పర్వం కొనసాగడంతో తమకు ఆత్మహత్య సరణ్యం అంటూ పత్రికా ముఖంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. గండి బాబ్జి వేధింపులను పార్టీ అధిష్టానం వద్దకు తీసుకెళ్తామని వాపోయారు. అయితే ఇది ఇలా కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీని వీడే అవకాశం ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పిలి చిన్నారావు దాసరి రమణ చీపురుపల్లి నర్సింగరావు, నందవరపు సన్యాసిరావు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VII SPL MAGISTRATE COURT AT VISAKHAPATNAM

C.C 3229/2023

Between:
Posapulati Ramesh babu S/o P. Mohan Rao hindu, aged about: 39 years,R/o Door number: 38-38-63, Sivaji nagar, marripalem, Visakhapatnam.
...... Complainant

and
Korupolu Alekhya D/o Korupolu Krishna Murthy, FLAT Number: 414, Sritha manadara Apartment, Near Keethini hospital, P.M Palem, Visakhapatnam
......accused

The above named complainant filed this complaint against the accused filed the above under section 138 of N.I Act and the honorable court order issued NBW against the accused on 12-03-2024 and this matter posted on 23-09-2024 and hereby directed to attend before the court 10-30 A.M either personally or through advocate before the above said Honorable court failing which the Honorable court is decided under the court of law.

P.R.VARMA
ADVOCATE,
Visakhapatnam
Cell 9581216957